సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | బుధవారం 01 ఏప్రిల్ 2026
సంపుటి: 17 | సంచిక: 93
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Vijayawada.

శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా మిగతా 2 లో..

పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం
మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా మిగతా 2 లో..

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

4న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన మిగతా 2 లో..

మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ మిగతా 2 లో..

ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

ఆయుధ నిల్వల డిపోపై దాడి

31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

సెకనుకు సుమారు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అమెరికా

టెహ్రాన్,మార్చి31(సాక్ష్యం): ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో మిగతా 2 లో..

మాది పీపుల్స్ బడ్జెట్



- ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా రూపకల్పన
- వరితోపాటు మిగతా పంటలకూ బోనస్ ఇస్తాం
- రూ.22 వేల 500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- ప్రతి నెలా ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదల
- రూ.700 కోట్లను రూ.1000 కోట్లకు పెంచుతున్నాం
- దేవాదాయ శాఖకు తగిన నిధులు కేటాయింపు
- ద్రవ్య వినిమయ బిల్లులపై అసెంబ్లీలో భట్టి
- ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించిన అసెంబ్లీ

హైదరాబాద్,మార్చి31: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా విశిష్టమైన పీపుల్స్ బడ్జెట్ రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్రంలో మాత్రం పేదల వ్యతిరేక ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. వరికి ఇచ్చినట్లుగా మిగతా పంటలకూ బోనస్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అసెంబ్లీలో వెల్లడించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై సభ్యుల అభ్యంతరాలకు వివరణ ఇచ్చిన భట్టి, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా విడుదల చేస్తున్న రూ.700 కోట్లను రూ.1000 కోట్లకు పెంచనున్నట్లు ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని భట్టి డిమాండ్ మిగతా 5 లో..

ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మిగతా 5 లో..

మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు మిగతా 5 లో..

ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

తక్షణమే సమస్య పరిష్కరించండి
కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని మిగతా 5 లో..

ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం
అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

తిరువనంతపురం, మార్చి31(సాక్ష్యం): కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన మిగతా 5 లో..

2న శ్రీ హనుమాన్ జయంతి

హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర
సమీక్షించిన వివిధ శాఖల అధికారులు

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా మిగతా 5 లో..

అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

- కేరళ ప్రచారం కోసం 30నే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు్గ ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు మిగతా 5 లో..

సంపాదకీయం

భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు ట్మ్లలకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷–రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

పాట్నా,మార్చి31(సాక్ష్యం): బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి..

ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు.
దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి..

ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహన్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా భీకరంగా దాడి చేస్తూ..విధ్వంసకర పేలుడు పదార్థాలు, క్షిపణులను ఆ దేశం వినియోగిస్తున్నది. చాలా ఖరీదైన ఆ ఆయుధాల వల్ల.. అమెరికా అనూహ్య రీతిలో యుద్ధం కోసం ఖర్చు చేస్తున్నది. ఇరాన్ వార్ కోసం అమెరికా ఖర్చు చేస్తున్న గణాంకాలను పరిశీలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఇరాన్ వార్ కోసం ప్రతి సెకనుకు అమెరికా సుమారు 9.8 లక్షలు అంటే 10వేల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం యుద్ధం 31వ రోజుకు చేరుకున్నది. అమెరికా పన్నుదారులకు చెందిన సుమారు 2.63 లక్షల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్స్టిటిట్యూట్ పరిశోధకులు ఈ విషయాన్ని చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం ప్రస్తుతం భీకర స్థాయికి చేరుకున్నది. ఈ యుద్ధం కోసం ప్రతి రోజు అమెరికా ప్రభుత్వం దాదాపు 8455 కోట్లు(890 మిలియన్ల డాలర్లు) ఖర్చు చేస్తున్నది. పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷–లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి. మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిస్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎ÷–లాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి. పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.



పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి..

కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు.

మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

బహిరంగ ప్రకటన

యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ **పడమటి ప్రతాప్ రెడ్డి గారు** రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, కుంట్లూర్ గ్రామంలోగల, సర్వే నెం. 80 లోని ప్లాట్ నెం.1 పశ్చిమ భాగం యొక్క విస్తీర్ణం 126 చదరపు గజాలు, మరియు దీని యొక్క సరిహద్దులు: తూర్పున: ప్లాట్ నెం. 1 (తూర్పు భాగం), పడమర: ప్లాట్ నెం. 2, ఉత్తరం: పొరుగు వారి భూమి, దక్షిణంలో 25' వెడల్పురోడ్డు, అయిన ప్లాట్ ను, రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంట్ నెం. 3910/2025, తేదీ: 23.07.2025, రిజిస్టర్డ్ ఆఫీస్ హయత్ నగర్ లో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేశారు, ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన పడమటి ప్రతాప్ రెడ్డి గారు లింక్ డాక్యుమెంట్ అనగా తేదీ: 17.07.1989 తో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 8830/1989, రిజిస్టర్డ్ ఆఫీస్ హయత్ నగర్ లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్ హయత్ నగర్ నుండి కుంట్లూర్ కి వెళ్తుండగా గల్లంతైంది అని తెలియపచ్చినది. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా విక్రయ దస్తావేజు ఒరిజినల్ కాపీ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు

మేరెడ్డి నర్సింహ్మ రెడ్డి,
అడ్వకేట్
ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నం. 5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా - 500035
ఫోన్ నం. 6301426732

IN THE COURT OF IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 662 of 2026

Between:
Mrs. Shaili Prasad Amrithraj & another
.... Plaintiffs
AND
1. The Tahsildar, Asif Nagar Mandal, Hyderabad.
2. All concerned
...Defendants

To,
ALL CONCERNED
Please take notice that the Plaintiffs have filed the above suit for declaring them as the legal heirs of Late Adik Amrithraj, who expired on 20-05-2025 at Hyderabad leaving behind the Plaintiffs viz., 1) Mrs. Shaili Prasad Amrithraj and 2) Master Anirvaan Amrithraj, as his surviving Legal Heirs. That if any peson (s) is having any objection, claims, rights whatsoever relating to the above said matter, may appear on **09-04-2026 at 10 A.M.** in person or through a duly appointed advocate, failing which the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
M.A. BASITH, M.A; LLM
ADVOCATE
Flat No. 308, Sakina Complex Mehdipatnam 'X' Road, Hyderabad.
Ph. No. 9393300445

NOTIFICATION

In Pursuance to the order no-S O 2900(E) dated: 24-10-2015 and its amendment dated 30-12-2017 issued by department of Agriculture and Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt of India - **M/s. Stigmaflora Agri Science Pvt. Ltd.** here by notifies that it intends to introduce new 100% water soluble NPK Mixture fertilizers as per the specification given below:

Sl.No.	TYPE OF FERTILIZER (NPK)	NUTRIENT PERCENTAGE
1	N:P:K	19:19:19
2	N:P:K	20:20:20
3	N:P:K	12::58:00
4	N:P:K	06:00:45
5	N:P:K	24:24:16
6	NPK+TE	12:12:36+TE
7	N:P:K	13:40:13
8	N:P:K	00:12:45
9	N:P:K +(Mg)	00:40:20+(2)
10	N:P:K+(S)	00:00:50+(I7.5)
11	N:P:K + (S:Mg:Zn:Mn)	23:14:08 + (4:2:1:1)
12	N:P:K +(S: B:Cu:Mo)	12:22:08+(5:I:I:0.I)
13	N:P:K+ (S:B:Cu:Mn)	15:06:23+(5:1:1:0.1)
14	N:P:K+ (Ca:Mg:S:Zn:Fe:Mn)	12:12:12+(2:2:2:1:1:0.5)
15	N:P:K +(Ca:Mg:S:Zn:Mn:B)	12:06:12+(1:3:1:1::1:0.75)
16	N:P:K+(S:Zn:Fe:B)	15:10:10+(2:2:1:0.5)
17	N:P:K+(Mg:S:Zn:Mn:B)	10:5:20+(2:3:1:1:0.5)
18	N:P:K+(Ca:Mg:Zn:Fe:Mn:B:Mo)	5:10:20+(4:4:1:0.5:0.5:0.5:0.05)
19	N:P:K+(S:Zn)	10:40:10+(2:2)
20	N:P:K+(Mg:S:Zn:Mn)	40:10:10+(4:2:2:I)
21	N:P:K+(Ca:Zn:Fe:Cu:B)	05:05:40+(2:I:I:I:I)
22	N:P:K+(S:B:Cu:Mo)	13:25:10+(6:1:1:0.2)

STIGMAFLORA AGRI SCIENCE PVT. LTD.
Shed No. 3, Survey No. 247, 248, Thumkunta (Village), Bommalaramaram (Mandal), Yadadri-Bhuvanagiri District-508126. E-mail: customercare@stigmaflora.com
Consumer Care Executive (Manager) Ph.No. 7702099393

క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.
రిజిస్టర్డ్ ఆఫీస్:రిజిస్టర్డ్ ఆఫీస్: W2/14, 1వ అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008
"అనుబంధం-IV-A" [రూల్ 8(6) నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెర్స్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటెర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవబడిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) (సెక్యూర్డ్ క్రెడిటర్లు) కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని, కింది రుణగ్రహీతలు, హామీదారులు మరియు కార్పొరేట్ హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన క్రింద పేర్కొన్న మొత్తాన్ని రికవరీ చేయడానికి **06.05.2026న ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. డిపాజిట్ చేయవలసిన రిజర్వ్ ధర మరియు ధరావత్తు సొమ్ము వరుసగా క్రింద పేర్కొనబడ్డాయి.

రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) చిరునామా/లు తో	వివరణ & ఆస్తి(లు) యజమాని(లు)
**1. శ్రీ వాణి ఎడ్యుకేషనల్ సొస

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE LIMITED

కార్పొరేట్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

అనుబంధము-IV-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)

ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001** వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు ప్రకారం దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది"** ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

క్ర. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
1	1. శ్రీమతి కోమటిరెడ్డి వినోద, ఇంటి నెం. 28, 29/2, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, సిద్దిపేట, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-500014 ....రుణగ్రహీత 2. శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి, ఇంటి నెం. ఫ్లాట్ నెం. 303, హైకాన్ ఎక్స్‌టికా అపార్ట్‌మెంట్, శ్రీనివాస్ నగర్, జయభేరి పార్క్ దగ్గర, కొంపల్లి, కె.వి. రంగారెడ్డి, సిద్దిపేట, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-500014 ....సహ-రుణగ్రహీత 3. ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి కోమటిరెడ్డి వినోద, శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి, ఫ్లాట్ నెం. 71, మైధిరాపుర, కొండపాక, సిద్దిపేట, తెలంగాణ, సిద్దిపేట, హిడెన్ క్యాజిల్ రిసార్ట్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502301 రుణ ఖాతా నెంబర్. HHFLTD APWGLSDPHA20.	27.05.2024 మరియు రూ. 22,60,446/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై వేల నాలుగు వందల నలభై ఆరు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-	06/04/2025 30-03-2026 నాటికి మొత్తం బకాయిలు రూ. 30,14,935/- (రూపాయలు ముప్పై లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు మాత్రమే)	రూ. 19,20,000/- బయానా (ఇఎండి) రూ. 1,92,000/-	10-04-2026న 11.00 గం॥లు-14.00 గం॥లు బయానా చివరి తేది: 18-ఏప్రిల్-2026న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/ సమయం: 20-ఏప్రిల్-2026న 11.00 గం॥లు-13.00 గం॥లు

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా చేరియాల్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం-502301, సిద్దిపేట జిల్లా, కొండపాక మం॥, మేడినాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంబర్లు. 87, 88, 90, 91, 93, 95 మరియు 338 లలో 133.33 చ॥గజాల ఏరియా విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 370లో ఉన్న 502.45 చ॥అడుల ప్లింత్ ఏరియా (స్లాబ్ ఏరియా 635.5 చ॥అడుల) గల ఇంటి నెం. 3-90 గల నిర్మాణంలో ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 363, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 369, దక్షిణం: ఫ్లాట్ నెం. 371.

క్ర. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
2	1. శ్రీ అతి బాబు ....రుణగ్రహీత 2. శ్రీ అతి జ్యోతి ....సహ-రుణగ్రహీత ఇంటి నెం. 1-45, చిన్నకోదూరు, కోదూరు, మెదక్, సిద్దిపేట-502276 ఇంకా ఇక్కడ కూడా: శ్రీ అతి బాబు, శ్రీ అతి జ్యోతి, ఇంటి నెం. 17-10/7, లింగారెడ్డిపల్లి, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103 రుణ ఖాతా నెంబర్. HHFLTDAPWGLKRNRA161.	27.02.2024 మరియు రూ. 9,64,996/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఆరు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-	14/02/2026 16-03-2026 నాటికి మొత్తం బకాయిలు రూ. 12,13,133/- (రూపాయలు పన్నెండు లక్షల పదమూడు వేల నూట ముప్పై మూడు మాత్రమే)	రూ. 30,47,000/- బయానా (ఇఎండి) రూ. 3,04,700/-	10-04-2026న 11.00 గం॥లు-14.00 గం॥లు బయానా చివరి తేది: 18-ఏప్రిల్-2026న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/ సమయం: 20-ఏప్రిల్-2026న 11.00 గం॥లు-13.00 గం॥లు

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట జిల్లా మరియు ప్రాపర్, సిద్దిపేట మున్సిపాలిటీ పరిమితులలోని లింగారెడ్డిపల్లి వద్ద సర్వే నెం. 559లో 60-50 చ॥గజాల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 514 మరియు 60-50 చ॥గజాల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 515, మొత్తం విస్తీర్ణము 121 చ॥గజాల విస్తీర్ణము గల స్థలంలో నిర్మించబడిన ఇంటి నెం. 17-10/7 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 502 మరియు 503, ఉత్తరం: ఫ్లాట్ నెం. 516, దక్షిణం: ఫ్లాట్ నెం. 513.

క్ర. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
3	1. శ్రీమతి కోమటిరెడ్డి వినోద, ఇంటి నెం. 28, 29/2, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సిద్దిపేట, తెలంగాణ, పిన్: 5000014, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-500014 ....రుణగ్రహీత 2. శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి, ఫ్లాట్ నెం. 303, హైకాన్ ఎక్స్‌టికా అపార్ట్‌మెంట్, శ్రీనివాస్ నగర్, జయభేరి పార్క్ దగ్గర, కొంపల్లి, కె.వి. రంగారెడ్డి, సిద్దిపేట, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, పిన్: 500014, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-500014 ....సహ-రుణగ్రహీత ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి కోమటిరెడ్డి వినోద, శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి, ఫ్లాట్ నెం. 370, కొండపాటుక మం॥, మధీనపుర, సిద్దిపేట, తెలంగాణ-502103, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103 రుణ ఖాతా నెంబర్. HHFLTDAPWGLSDPHA29.	27.05.2024 మరియు రూ. 23,17,051/- (రూపాయలు ఇరవై మూడు లక్షల పదిహేడు వేల యాభై ఒక్కటి మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-	04-06-2025 27-03-2026 నాటికి మొత్తం బకాయిలు రూ. 32,57,397/- (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై ఏడు వేల మూడు వందల తొంభై ఏడు మాత్రమే)	రూ. 19,20,000/- బయానా (ఇఎండి) రూ. 1,92,000/-	10-04-2026న 11.00 గం॥లు-14.00 గం॥లు బయానా చివరి తేది: 18-ఏప్రిల్-2026న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/ సమయం: 20-ఏప్రిల్-2026న 11.00 గం॥లు-13.00 గం॥లు

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా చేరియాల్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం-502301, సిద్దిపేట జిల్లా, కొండపాక మం॥, మేడినాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంబర్లు. 87, 88, 90, 91, 93, 95, 338 మరియు 354లలో 133.33 చ॥గజాల ఏరియా విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 371లో 502.45 చ॥అడుల ప్లింత్ ఏరియా (స్లాబ్ ఏరియా 635.5 చ॥అడుల) గల ఇంటి నెం. 3-92 గల నిర్మాణంలో ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 362, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 370, దక్షిణం: ఫ్లాట్ నెం. 372.

క్ర. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
4	1. శ్రీ వెంకటేష్ మిట్టపల్లి ....రుణగ్రహీత 2. కుమారి సిద్దుల తాజ బాయి ....సహ-రుణగ్రహీత 3. శ్రీ మిట్టపల్లి మహేష్ ఇంటి నెం. 18-19-169/48, సిద్దిపేట 502103, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103 రుణ ఖాతా నెంబర్. HHFLTD APWGLKRNRA490.	07.06.2024 మరియు రూ. 10,76,801/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల ఒక్కటి మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-	18-08-2025 27-03-2026 నాటికి మొత్తం బకాయిలు రూ. 15,58,824/- (రూపాయలు పదిహేను లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు మాత్రమే)	రూ. 19,20,000/- బయానా (ఇఎండి) రూ. 1,92,000/-	10-04-2026న 11.00 గం॥లు-14.00 గం॥లు బయానా చివరి తేది: 18-ఏప్రిల్-2026న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/ సమయం: 20-ఏప్రిల్-2026న 11.00 గం॥లు-13.00 గం॥లు

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీ క్రింద, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మం॥ మరియు టౌన్, శ్రీనివాస్ నగర్ వద్ద శ్రీ సాయి రెసిడెన్సీ, సర్వే నెం. 1219లో మొత్తం భూమి విస్తీర్ణము 1700 చ॥గజాలలో 32 చ॥గజాల అవిభాజ్యవాటాలో పాటు 1000 చ॥అడుల ప్లింత్ ఏరియా (కార్ పార్కింగ్ మరియు టూ వీలర్ పార్కింగ్ కలుపుకొని)తో నార్లాన అంతస్తులోని ఫ్లాట్ నెం. 509 గల ఇంటి నెం. 18-19-169/48 (పిటిఐఎన్ 1113027195) యావదాస్తి. **భవనము సరిహద్దులు:** తూర్పు: 21 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: బుస్సు సుదర్శన్ కు చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల యొక్క ఖాళీ స్థలం. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: 7 అడుగుల కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: డక్ట్ 4 అడుగులు మరియు ఫ్లాట్ నెం. 508, దక్షిణం: ఖాళీ ప్రదేశం.

చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు **"హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున విజయవాడ వద్ద చెల్లుబాటుగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. భాగాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) భాతా పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) భాతా నెం. షెడ్యూల్‌లో పైన తెలిపిన విధంగా, డి) IFSC Code: HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:

1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా పదిలపేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/ బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్వహించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ హెచ్చుతగ్గుల మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)**ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్- Support@bankeauctions.com, కుమారి ధరణి, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com. **7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions. comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా **"హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరుతో **18-ఏప్రిల్-2026న** లేదా అంతకు ముందు చెల్లించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (**https://www.bankeauctions.com**లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్ ప్రాంతీయ కార్యాలయ నెం. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001** అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **18-ఏప్రిల్-2026న మ. 03.00 గం॥లలోగా సమర్పించాలి.** సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ సంబంధించిన (పైన పేర్కొన్న విధంగా) పైన తెలిపిన రుణగ్రహీత పేర్ల ఆస్తికి సంబంధించిన రుణ భాతా నంబర్ కోసం అని స్పష్టంగా వ్రాయాలి. **9.** బయానాతో బిడ్డును సమర్పించాలని చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్డును పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్డును కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ **సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **10.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **11.** ఒకసారి చేసిన బిడ్డును రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **12.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి **కె. శంకర్, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్ నెం. 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001** మరియు సర్వీస్ ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **13.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** పేరున చెల్లించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **15.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **16.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆమోదం అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **17.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **18.** మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **19.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **20.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. **21.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. **22.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **23. మరిన్ని తదుపరి వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి,** శ్రీ కె. శంకర్, మొబైల్ నెం. 9676399441 & 9704128567లకు సంప్రదించవలెను. **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత /తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కరీంనగర్, తేదీ: 31-మార్చి-2026 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

స్టడీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రాధా స్టడీహాల్‌ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి ఈ స్టడీహాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... నగరంలోని రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుకోవడానికి ప్రశాంతమైన

వాతావరణం అవసరమని, అటువంటి చక్కని వసతులతో ఈ స్టడీహాల్‌ను అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులు రాధా రవి దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్టడీహాల్‌లోని వసతులను పరిశీలించిన మంత్రి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం, బస్ స్టాండ్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, విప్లవ వీరులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మంత్రిలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (మార్చి- 31) ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణా

లోక్‌సభ ముందుకు అమరావతి బిల్లు

నేడు లేదా రేపు సభలోకి వచ్చే అవకాశం

అమరావతి,మార్చి31: రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు బుధవారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. లేదంటే ఏప్రిల్ 2 పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఆమోదం పొందవచ్చని తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ అధికారులు ఈ బిల్లును లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చారు. ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు పేరుతో కేంద్రం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ 2కి సవరణలు చేస్తున్నట్లు బిల్లులో కేంద్రం స్పష్టం చేసింది. సబ్ సెక్షన్ 2లో అమరావతి ఏపీ రాజధానిగా ఏర్పడిందని కేంద్రం పేర్కొంది. ఏపీ సీఆర్డీఏ చట్టంలోని క్యాపిటల్ ఏరియాలో అమరావతి ఏర్పడుతుందని అధికారులు వివరించారు. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం తెలిసిందే.

గ్రామంలో డయేరియా వ్యాప్తి

మాంసం దుకాణాల బంద్

విజయవాడ,మార్చి31: నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతోంది. పలువురు ఆస్పత్రి పాలయ్యారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అధికారులు సూచించారు.దీంతో ముందు జాగ్రత్తగా మాంసం దుకాణాలను బంద్ పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు వారంరోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు. మరికొందరికి ఇళ్ల వద్దే చికిత్స అందజేస్తున్నారు వైద్యులు. డయేరియా ప్రబలడంతో అప్రమత్తమైన మున్సిపాలిటీ అధికారులు మాంసం విక్రయాలపై నిషేధం విధించారు.

చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

నలుగురు పోలీసులకు గాయాలు

విజయవాడ,మార్చి31: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

హుండీ లెక్కింపులో చేతివాటం

విజయవాడ,మార్చి31: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు. అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అనుమానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా విషయం వెలుగుచూసింది. తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1.25లక్షల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన సిబ్బందికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

మహావీరుడికి జగన్ నివాళి

గుంటూరు,మార్చి31: వైసిపి కేంద్ర కార్యాలయంలో మహవీర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ మహావీర్ చిత్రపటానికి వైసిపి అధినేత జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ సతీష్ రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మనోజ్ కొఠారి, కుందన్ గాంధీ , ప్రవీణ్ ఫోలాముతా , ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు

పనులను పరిశీలించిన మంత్రి పయ్యావుల

బళ్లారి,మార్చి31: కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులను ఎపి మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. డ్యామ్ సైట్ నుంచి సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి.. కొత్త గేట్లు అమరుస్తున్న పనులను వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తయ్యేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తికానున్నట్లు పయ్యావుల చెప్పారు. ఎపి ప్రభుత్వం చొరవతో కర్నాటక కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని తెలిపారు. గేట్ల బిగింపు పక్రియ పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని సిఎం చంద్రబాబు అన్నారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా నిధులు కేటాయింపుపై ముఖ్యమంత్రికి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

అమరావతిపై కేంద్రం చట్టం

దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

అమరావతి,మార్చి31: అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు

కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్దాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ఎ÷-లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

వైసిపి వలసదారులపట్ల అప్రమత్తం

అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త

పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక

అమరావతి,మార్చి31: వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు సూచించారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై

వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని వివరించారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు

గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం

డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన

విజయవాడ,మార్చి31: వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా

చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోజుకు 2.30 లక్షల నుంచి ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ 2.70 లక్షలకు పెరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశమున్న ప్రాంతాలలో.. ఎల్.పి.జి నుంచి పైపుడ్ నాచురల్ గ్యాస్‌కు మారాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులకు ఈ పైపుడ్ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకువస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎన్.జి వైపు మారేలా చేస్తామన్నారు.

మాది పీపుల్స్ బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

చేశారు. హైదరాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ద్రవ్య వినిమయ బిల్లులపై అసెంబ్లీలో సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై భట్టి విక్రమార్క వివరణ ఇచ్చారు. చార్మినార్ పాదచారుల ప్రాజెక్టును స్థానిక ఎమ్మెల్యేలు వేగవంతం చేయాలని, బిల్లులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. మూసీ పునరుజ్జీవంతో పాటు చార్మినార్, బిర్లా మందిర్, గోల్కొండ, లాడ్ బజార్ వంటి పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని డిప్యూటీ సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ కేబుళ్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో రూ.22 వేల 500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తూ ప్రతీవారం బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. నగరంలో పెరుగుతున్నటువంటి రవాణా ఇబ్బందులను

అధిగమించడానికి హైదరాబాద్ నగరంలో మెట్రో పెద్ద ఎత్తున ఉపయోగపడుతుంది. ఇది దేశానికి పెద్ద ఆదర్శంగా ఉంటుందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎక్కడా తాగునీరు సమస్య లేకుండా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం. అందులో భాగంగానే చాలా పెద్ద ఎత్తున ఇక్కడ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ కోసం ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు సంబంధించిన విశిష్టతతో కూడిన పీపుల్స్ బడ్జెట్‌ను రూపొందించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌లో కొత్తగా పెట్టిన కుటుంబ బీమా, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల విద్యార్థులకు అల్పాహారం వంటివి విప్లవాత్మకమని అన్నారు. రాష్ట్ర జీడీపీలో వ్యవసాయం 15.1 శాతం ఉన్నప్పటికీ, ఆ రంగంపై ఆధారపడిన వారు 46 శాతం ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దేవాదాయ శాఖకు తగిన నిధులు కేటాయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు.
ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి కేంద్ర ప్రాయోజిత పథకంగా మార్చారని, దానివల్ల పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అంబేడ్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా రీడిజైన్ చేయడం వల్ల ఆదిలాబాద్‌కు నీళ్లు రాలేదని, అన్యాయాన్ని సరిదిద్ది ఆ ప్రాంతానికి నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, రాజకీయ ప్రయోజనాలు కాదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందుకే దిల్లీ వెళ్లి కేంద్రాన్ని కలిసి వినతి పత్రాలు ఇస్తున్నామని, దాని వల్ల రూ.27 వేల కోట్ల రుణాల రీస్ట్రక్చర్ చేసుకోగలిగామని తెలిపారు. ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన కల్తీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదన్న డిప్యూటీ సీఎం, కల్తీ నివారణకు చట్టం తీసుకొచ్చి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

2న శ్రీ హనుమాన్ జయంతి

మొదటిపేజీ తరువాయి..

కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అప్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు

పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేశ్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

విద్యుత్ షాక్‌తో తల్లి మృతి

అనాథలైన ముగ్గురు పిల్లలు

మంచిర్యాల,మార్చి31(సాక్ష్యం): చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో తీరని విషాదం నెలకొంది. సోమవారం దురదృష్టకర విద్యుత్ ప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ ఉదయం సమయంలో ఉతికిన బట్టలు ఆరవేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యారు. కరెంట్ షాక్ బలంగా తగలడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తల్లి ప్రాణాలు విడవడం చూసి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే, ఈ ఘటనలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే.. ఆ ఇంట్లోని ముగ్గురు పిల్లలు ఇప్పుడు అనాథలుగా మారారు. గతంలోనే తండ్రిని కోల్పోయిన ఆ ముగ్గురు పిల్లలకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, ఇప్పుడు తల్లి కూడా దూరమవడంతో వారి భవిష్యత్తు అంధకారంలో పడింది. అమ్మానాన్న ఇద్దరూ లేని ఆ పిల్లల రోదనలు చూసి గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ప్రమాదంతో కొమ్మెర గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనాథలైన ఆ ముగ్గురు చిన్నారులను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని గ్రామస్థులు , స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు

ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ

నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సభల సందర్భంగా లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫీల్డ్ స్థాయిలో అమలు,

గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు.
ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷–రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక ప్రజల భాగస్వామ్యం, విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని సిఎస్ పునరుద్ఘాటించారు. కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు. అనంతరం ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభలలో అనుసరించాల్సిన కార్యకలాపాల క్రమాన్ని కలెక్టర్లకు వివరించారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఒకే విధంగా, సమర్థవంతంగా జరగేందుకు నిర్మిత అజెండాను ఆయన వివరించారు. కాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ / అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ వార్డు సభల సందర్భంగా 100 శాతం పన్ను వసూళ్లు సాధించిన మున్సిపల్ సిబ్బందిని సత్కరించాలని సూచించారు. ఇది పట్టణ పాలనలో ఉత్తమ పనితీరును గుర్తించి ప్రోత్సహించడానికి చేపట్టిన చర్య అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు ప్రసంగిస్తూ ఏప్రిల్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న హెల్త్ వీక్ గురించి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

మొదటిపేజీ తరువాయి..

ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ–లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు.
బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

మొదటిపేజీ తరువాయి..

వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.
రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కార్యకర్తల కోసం
శమిస్తున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్..!
– కాంగ్రెస్ మండల యువ నాయకులు సింగం కార్తీక్

మాడుగులపల్లి మార్చి 31 సాక్ష్యం; పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎమ్మెల్సీ "కేతావత్ శంకర్ నాయక్" నిరంతరం శ్రమిస్తున్నారని నల్గొండ జిల్లా, మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ యువ నాయకులు సింగం కార్తీక్ ఒక ప్రకటనలో అన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్యకర్తలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారని తెలిపారు. వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారని కార్తీక్ చెప్పారు. "కార్యకర్తలే పార్టీకి వెన్నెముక" అని భావిస్తున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , వారి కష్టాలను గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తల శ్రేయస్సు కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఎమ్మెల్సీ తీసుకుంటున్న ఈ చర్యలపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కార్తీక్ పేర్కొన్నారు.

పెట్రోల్ బంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
– పిర్యాదులు వస్తే చర్యలు తప్పవు మంగపేట పోలీసులు

మంగపేట, మార్చి 31, (సాక్ష్యం) ; గల్ఫ్ దేశాల నడుమ కొనసాగుతున్న యుద్ధ కారణంగా మన దేశంలో గ్యాస్, పెట్రోల్, డిజిల్ కొరతలున్నాయని వస్తున్న వార్తా కథనాల కారణంగా మంగపేట పోలీసు స్టేషన్ లో ఎస్సై పీవీఆర్ సూరి పెట్రోల్ బంక్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని కమలాపురం, గంపోనిగూడెం, రాజుపేటల పెంట్రోల్ బంకు నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సూరీ వారితో మాట్లాడుతూ పెట్రోల్, డిజిల్ వినియోగదారులకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలని, పెట్రోల్ బంక్ పరిసరాలు పూర్తిగా కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మైనర్లకు పెట్రోల్ ఫిల్లింగ్ చేయకూడదని ఒకవేళ నిబంధన విరుద్ధంగా ఫిల్లింగ్ చేస్తే చర్యలుంటాయన్నారు. అంతేకాకుండా వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ చేయాలి. బాటిల్స్, డ్రమ్ములలో, ట్యాంకర్లలో ఫిల్లింగ్ చేయకూడదని హెచ్చరించారు. పెట్రోల్ బంకుల ఆవరణంలో వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాహనాల నిలిపినిలిపితే, బంక్ యాజమాన్యంతో పాటు వాహనదారుల పై కేసులు నమోదు చేపడతామన్నారు. ప్రతీ బంకులో నిబంధనల ప్రకారం తాగునీరు, ఎయిర్, టాయిలెట్స్ సౌకర్యాలుండాలన్నారు. ఈ సమావేశం బంకు నిర్వాహకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి
– మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బీఆరెస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

కన్నాయిగూడెం, మార్చి 31, (సాక్ష్యం) ; కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన ఆలం వెంకన్న (మాజీ సర్పంచ్) అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబాన్నీ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించి పార్టీ అండగా ఎంటెందని మనోధైర్యాన్నిచ్చారు. సింగారం గ్రామం మాజీ సర్పంచ్ వెంకన్న భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకన్న హఠాన్మరణం గ్రామానికి, పార్టీకి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకన్న కుటుంబానికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, సింగారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం నరేందర్, కావిరి చినికృష్ణ, కావిరి సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కాకులమర్రి ప్రదీప్ రావు, ములుగు జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, వావిలాల పోశయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయవాద రక్షణ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత
వరంగల్ కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్

హనుమకొండ 31 మార్చి (సాక్ష్యం) భారత దేశ చరిత్ర లో మొట్ట మొదటి సారిగా న్యాయవాద రక్షణ చట్టం సోమవారం తెలంగాణ అసెంబ్లీ లో ఏక గ్రీవంగా ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ,రేవంతరెడ్డి దే ఘనత అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో స్వీట్లు పంపిణి చేసి, న్యాయవాదులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో, వామనరావు దంపతులు, వరంగల్ న్యాయవాది మల్లారెడ్డి హత్యలు జరిగాయని, అనేక సంవత్సరాల న్యాయవాదుల డిమాండ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ సోమవారం అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ ప్రతినిధులు ముదస్సిర్ అహ్మద్ కయ్యుమి, పోషిని రవీందర్, గునిగంటి శ్రీనివాస్, రాజోజు వేణుగోపాల్,వేముల రమేష్, కునూరు రంజిత్ గౌడ్ మెరుగు సుభాష్, దయాన్ శ్రీనివాస్,ఆనంద్ మోహన్, బస్టాండ్ రవి,ఇజ్జిగిరి సురేష్, పరమేశ్వర్, అనుమాండ్ల రాజ్ కుమార్, అమృత రావు, ప్రభాకర్, నరేందర్,మహేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మావోయిస్టులకు
నేడు డెడ్‌లైన్.. ఇంకా అజ్ఞాతంలో వీరే!

వరంగల్ 31 మార్చి (సాక్ష్యం) తెలంగాణ మావోయిస్టులకు నేడు డెడ్‌లైన్.. ఇంకా అజ్ఞాతంలో వీరే! తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. హింసను విడిచి గౌరవప్రదమైన జీవితం గడపాలని కోరారు. రెండేళ్లలో 721 మంది మావోయిస్టులు లొంగిపోయి పునరావాస ప్రయోజనాలు పొందారని తెలిపారు. జిగిత్యాల జిల్లాకు చెందిన ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, హనుమకొండ జిల్లాకు చెందిన పసునూరి నరహరి అలియాస్ సంతోష్‌తో సహా ఏడుగురు కీలక మావోయిస్టులు మార్చి 31 డెడ్‌లైన్ తర్వాత లొంగిపోయే అవకాశం ఉందని సమాచారం. గణపతి వయోభారం, అనారోగ్యంతో బాధపడుతున్నారని, జనంలోకి వస్తే వైద్యం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యులు మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేయాలని కోరుతున్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి
– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, మార్చి 31: సాక్ష్యం; రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని ఆయన విమర్శించారు. మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని అన్నారు. జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇప్పపువ్వును ప్రభుత్వం కొనుగోలు చేయాలి
– వేసవిలో జీవానోపాధి లేక ఇప్పపువ్వు సేకరణం పై ఆదారపడుతున్న గొత్తికోయలు

ములుగు, మార్చి 31, (సాక్ష్యం) ; ములుగు జిల్లా ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, నూగురు వెంకటాపురం మండలాల అటవీ ప్రాంతాలలో ఆవాసముంటున్న గొత్తికోయ కుటుంబాలకు వేసవిలో జీవనాధరంగా ఉంటుంది. అలా సేకరించిన ఇప్పపువ్వును ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

ఇప్పపువ్వు లడ్డూలు, కుడుములు మంచి ఔషధాలు..

గొత్తికోయలు సేకరించిన ఇప్పపువ్వులో ఎన్నో ఔషధ గుణాలున్నాయని, వాటిని కుడుములు, లడ్డూలుగా చేసి ఆహారంగా తీసుకుంటే ఎంతో ఆరోగ్యదాయకంగా బావిస్తారు.అడవులలోని అభయారణ్య ప్రాంతాలలో ఆవాలుంటున్న గొత్తికోయల వద్ద ఇప్పటికే క్వింటాల కొద్ది ఇప్పపువ్వు నిల్వలున్నాయి ప్రభుత్వం కోనుగోలు చేసి ఆదుకోవాలని గిరిజనులు కోరుచున్నారు.

గొత్తికోయల జీవనవిదానం పై సాక్ష్యం ప్రత్యేక కథనం..

వేసవి వచ్చిందంటే చాలు అభయారణ్య ప్రాంతంలో ఆవాసాలుంటున్న గొత్తికోయ కుటుంబాలకు ఇప్పపువ్వు సేకర ప్రధాన జీవనాధారం..ఉదయాన్నే పిల్లజల్లతో కలిసి అడవులలో ఇప్పు పువ్వు సేకరణకు వెళ్ళి జీవనం పోసుకుంటారు. గొత్తికోయలు సేకరించిన ఇప్ప పువ్వుకు గత్తికోయల ఇళ్ళల్లో క్వింటాల కొద్ది నిల్వలుంటాయి. ప్రభుత్వ గుర్తించి ఇప్పపువ్వుకు సరైన ధర కెటాయించి కొనుగోలు చేయాలంటున్నారు.ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో చత్తీస్ఘడ్ నుండి మూడు దశాబ్దాల క్రితం వలస వచ్చి అడవులలో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న గొత్తికోయ కుటుంబాలకు మాములు సమయంలో కూలీ పనులకు వెళతారు.వేసవి కాలం వచ్చిందంటే చాలు వీరికీ ఉపాధి అవకాశాలు లేక కూలీ పనులు దొరకక అటవి సంపదైన ఇప్పపువ్వు సేకరణే ప్రధాన జీవనాధారంగా మారుతుంది.ప్రతీ వేసవిలో గొత్తికోయలు వారి ఆవాల ప్రాంతాల నుండి కిలోమీటర్ల మేర పిల్లజల్లతో కాలినడకన వెళ్ళి ఇప్పు పువ్వు సేకరిస్తారు. అలా సేకరించిన ఇప్ప పువ్వును వారి గూడెంకు తీసుకువచ్చి ఎండపెట్టుకుని బస్తాలలో క్వింటాల కొద్ది నిల్వ చేసుకుంటారు.గూడెంలో వారి సాంప్రదాయ పండుగల వేళలో ఇప్పపువ్వు సార కాచుకుని సంబరాలు చేసుకుంటారు.అడవిలో సేకరించిన ఇప్పపువ్వులకు ప్రభుత్వం ధర కల్పించి కొనుగోలు చేయాలని గొత్తికోయ గిరిజనులు వేడుకొంటున్నారు.

ఎన్ ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: వరంగల్ సీపీ
– వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం
– అక్రమ ఇసుక రవాణా గుట్కా విక్రయాలు, పేకాట, బెట్టింగ్‌లను ఎన్ ఫోర్స్మెంట్‌తో కట్టడి చేయాలి
– గంజాయి విక్రయాల మూలల పై నజర్

వరంగల్, 31మార్చి (సాక్ష్యం) కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా తో పాటు, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం, పేకాటను కట్టడి చేసేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ ఫోర్స్మెంట్ ద్వారా నియంత్రించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఎర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రజల భాగస్వామ్యంతో కాలనీలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొకు కుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన ఆరైవ్ – ఆలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న రీతిలో అవగహన కార్యక్రమాలు చేపట్టాలని, రాబోవు హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు ముందస్తూ ప్రణాళికలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,కవిత, జనగామ ఏ.ఎస్పీ చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డిసిపిలు ప్రభాకర్ , రవి,బాలస్వామి,శ్రీనివాస్ తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం చారిత్రక మైలురాయి
– నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారద

వరంగల్, 31 మార్చి (సాక్ష్యం) మహాలక్ష్మి పథకం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదతో కలిసి మేయర్ హాజరైనారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మార్చి నెల మహిళల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకుని, తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకునే అవకాశం పొందుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా కావడం ఒక విశేషమని అన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 6 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై రూ.270 కోట్ల ఆదాఎ సాధించామని తెలిపారు. ఈ పథకం పట్ల మహిళల్లో పెరుగుతున్న స్పందనను టికెట్ల వినియోగం స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, డీఆర్ఓ విజయలక్ష్మి,డీఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గణపవరం సీసీరోడ్డు
నిర్మాణ పనులకు శంకుస్థాపన
సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

కోదాడ మార్చి 31,(సాక్ష్యం) గణపవరం గ్రామంలో సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ఆధ్వర్యంలో భాగంగా సి.సి రోడ్ పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ వర వర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పుర స్కరించుకుని గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేయడం జరిగింది. సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ప్లేయర్స్‌తో మాట్లాడి, యువతను ప్రోత్సహిస్తూ క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జీవితారెడ్డి. హిమబిందు సుమన్ రెడ్డి. తరుణ్ కుమార్ రెడ్డి. చినకోటయ్య.కె శ్రీను.సూరినారాయణ. బ్రహ్మారెడ్డి.చెన్నారెడ్డి. ధనమూర్తి పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో
అన్నదాతకు అందుబాటులో ఉండాలి
– పెస్టీఫైడ్ యజమానుల సమావేశంలో తహశీల్దార్ సర్వర్

కన్నాయిగూడెం, మార్చి 31, (సాక్ష్యం) ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం లో పెస్టీ ఫైడ్ డీలర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. మంగళవారం నిర్వహించిన ఈ సమావేశంలో తహశీల్దార్ సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎరువుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఎరువుల విక్రయ కేంద్రాలలో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు జరుగుతాయని, డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరూ తప్పని సరిగా ఎరువుల నిల్వల వివరాలు స్టాక్ రిజిస్టర్లు నమోదు చేయాలని చెప్పారు. ఎవరైనా డీలర్ లు కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. డీలర్లు అందరూ సహకరించి మండల రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ వౌ కిషోర్, కన్నాయిగూడెం మండలం ఎరువుల డీలర్లు అబ్బు సతీష్, చీట్యం శ్రీను, లచ్చబాబు, రాజేష్ లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సాంప్రదాయక దినోత్సవ వేడుకలు, పాల్గొన్న విద్యార్థులు

ఏటూరునాగారం, మార్చి 31, (సాక్ష్యం) ; ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ బీ రేణుకా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భారతీయ సంస్కృతి , సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రేణుక మాట్లాడుతూ భారతీయ సంస్కృతి మన గొప్ప వారసత్వమని, దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో కూడా సంప్రదాయాలను మరువకుండా, విద్యార్థులు వాటిపట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భారతీయ విలువలను గుర్తు చేస్తాయని తెలిపారు. కల్చరల్ కన్వీనర్ కె. రమేష్ మాట్లాడుతూ సాంప్రదాయ దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పాల్గొనడం ఆనందకరమని, ఇది మన సంస్కృతిపట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

19,12వ వార్డులో 100 ట్రాన్స్ఫార్మర్లను
ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

చౌటుప్పల్ మార్చి 31 (సాక్ష్యం) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19,12వ వార్డులో 100 ఎజ ట్రాన్స్ఫార్మర్ల ను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల రమేష్ పావని గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్వి నరసింహా గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, దేవరాజు, పబ్బు శ్రీకాంత్,మలిగే మల్లేశం,వర్కాల రాము గౌడ్, చింతకింది గణేష్ , పందుల రాజేష్, ఇప్ప వెంకటేష్, సంతోష్ ,రవితేజ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 న డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 135వ
జయంతి ఉత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి
– పోస్టర్ ఆవిష్కరణ చేసిన కుంజా సూర్య

ములుగు, మార్చి 31, (సాక్ష్యం) ; ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలతో నిర్వహించాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ కార్యనిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజ సూర్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన సూర్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మనం స్వేచ్ఛగా బతుకుతున్నామంటే మన భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛ ప్రజాస్వామ్యం కలిగిన దేశంగా గుర్తింపు పొందిదన్నారు. ఈ రాజ్యాంగం మన దేశంలోనే సబ్బండ ప్రజలకు ఆశాదీపం లాంటిది, గొప్ప రాజ్యాంగాన్ని మనకందరికీ అందించిన మహా శిల్పి మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వీరి యొక్క జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు పాలుపంచుకోని విజయవంతం చేయాలన్నారు. ఏటూరునాగారంలో నిర్వహించే వాలీబాల్ క్రీడోత్సవాలకు ఐక్యతకు ప్రతిబింబమైన క్రీడలను నిర్వహించడం జరుగుతుంది. క్రీడాకారులు రాష్ట్రవ్యాప్తంగా 14,15,16,తేదీలలో వచ్చి మీ ప్రతిభను చాటుకొవాలన్నారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ కార్య నిర్వహకులు పరికి శ్రీనివాస్, ఏం పెల్లి శంకర్, పరికి వేణుగోపాల్, చిలువేరు అన్నమయ్య, యాలం జగన్, చేను రఘు, పడిదల సతీష్, దేపాక సతీష్, ఏం పెల్లి రాజు, దేపాక శ్రీరామ్ మామిడి రాంబాబు, దేపాక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతులను
ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ 31 మార్చి (సాక్ష్యం) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులతో సమావేశమైన కలెక్టర్, జయంతి నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల ఆశయాలను ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సమన్వయంతో ఏర్పాట్లు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ వై వి.గణేష్ సంబంధిత అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా దూడల భిక్షం గౌడ్

చౌటుప్పల్ మార్చి 31 (సాక్ష్యం) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన దూడల భిక్షం గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీలో గత 38 సంవత్సరాల నుండి గ్రామ , మండల , జిల్లా స్థాయిలో అన్ని బాధ్యతలు నిర్వహించిన నాకు నేడు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నాపై పార్టీ విశ్వాసంతో బాధ్యతలు అప్పగించినందుకు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతం చేయుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా పార్టీ ఇచ్చిన బాధ్యతలు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి వివిధ స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తూ నాకు సహకరిస్తున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

పదవ తరగతి ఉత్తీర్ణతలో
జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం
ఎంఈఓ గురువా రావు

చౌటుప్పల్ సాక్ష్యం 31:03:26 మంగళవారం చౌటుప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా చౌటుప్పల్ డివిజన్ సమావేశాల్లో చౌటుప్పల్ మండల్ ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరము 10వ తరగతి ఉత్తీర్ణతను యాదాద్రి జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని అన్నారు ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా పావని రమేష్ లను ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కెవి కృష్ణారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తండా కృష్ణంరాజు, మంజుల, షాహిదా బేగం, కే కృష్ణారావు, మూర్తి, శ్రీనివాస్, భాస్కరాచారి, షమీమ్, కృష్ణారావు, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు: ఆనందరావు

మాడుగులపల్లి మార్చి 31(సాక్ష్యం): ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాడుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాధ్యులు ఆనందరావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఏ సమాచారం అయితే అందుబాటులో ఉందో, దానిని మాత్రమే దరఖాస్తుదారులకు అందించాలని సూచించారు. చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలని ఆయన కోరారు. పారదర్శకమైన పాలన అందించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బాధ్యులు రామలింగారెడ్డి, ఖమ్మం జిల్లా బాధ్యులు కోహిన వెంకన్న, మాడుగులపల్లి గ్రామ సర్పంచి ఆరూరు నరేష్, ఇటికాల జాన్ రెడ్డి, మేడి రాజశేఖర్, విజయ్, అప్పల మధు, రామచంద్రయ్య, దార మల్ల నాగరాజు, మండల కార్యదర్శులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పశువుల టీకాల వివరాలు భారత్ పశుదాన్ పోర్టల్‌లో నమోదు చేయాలి
– జిల్లా పశు వైద్యాధికారి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జివి రమేష్

మాడుగులపల్లి మార్చి 31(సాక్ష్యం): మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామపంచాయతీ చింతలగూడెం లో గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్యాధికారి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్, డాక్టర్ జూలకంటి వెంక రెడ్డి పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమము ను పరిశీలించి పాడిరైతులకు పలు సూచనలు,సలహాలు అందించారు. అదే విధంగా మాడుగులపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు టీకాల వివరాలను మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ని అడిగి తెలుసుకుని,మండలం లో గల అన్ని పశువులకు టీకాలు వేయాల్సిందిగా, భారత్ పశుదాన్ పోర్టల్ లో నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాక్సినేటర్స్ వినోద్,రాకేష్,యశ్వంత్, గోపాలమిత్ర నరేందర్, పాడిరైతులు మొహమ్మద్ బాబా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు గేదలకు గాలి కుంటు
వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

చిట్యాల మార్చి31(సాక్ష్యం); చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామంలో మంగళవారం నాడు ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు గేదెలకు తప్పనిసరిగా గాలి కుంటు నివారణ టీకాను వేయించాలని అన్నారు. ప్రభుత్వము ఏర్పాటుచేసిన ఉచిత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమమును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వి ఎల్ వో శ్రీనివాస్, జి వెంకన్న,గ్రామ ఉపసర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు గండమల్ల బిక్షపతి,రైతు సామిడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ సీసీరోడ్డు
నిర్మాణ పనులకు శంకుస్థాపన
సర్పంచ్ మందుల నాగయ్య

కోదాడ మార్చి 31 (సాక్ష్యం) కోదాడ మండలంలోని గుడిబండ గ్రామం లో 9 వ వార్డులో శ్రీను బజారు జజ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వర ప్రసాద్ రెడ్డి , గుడిబండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహ రెడ్డి , ఉప సర్పంచ్ ఇర్ల జయసింహా రెడ్డి , 9 వ వార్డు మెంబెర్ ధార అఖిల ఉ ప్రేమ్ చందు , కుక్కడపు సైదులు ,సీఎం శ్రీను , కందికొండ నర్సయ్య , కందికొండ పవన్ కళ్యాణ్ ,మాదాసి నాగరాజు , పులి గామయ్య ,పవన్ ,ప్రవీణ్ ,ఎనిమిది వ వార్డు మెంబెర్ పులి అనిత , 10 వ వార్డు మెంబెర్ రోజా , 11 వ వార్డు మెంబెర్ ఖాజా , 12 వ వార్డు మెంబెర్ సక్రు ,7 వ వార్డు మెంబెర్ సుహాసిని ,పసుపులేటి గురవయ్య ,కాలితిరిపి బాబు , మందుల జోసెఫ్ ,నెంబర్ దానియేలు ,ఇస్సాకు , కరుణాకర్ ,మందుల రాంబాబు , ఇరుగు సురేష్ , మంద సైదులు ,మేస్త్రి లక్ష్మయ్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

పట్ట పగలే కలప సామాగ్రీ అక్రమ రవాణా
విలువైన కలప సామాగ్రికి ఎలాంటి అనుమతుల్లేవు

ఏటూరునాగారం, మార్చి 31, ఏటూరునాగారం మండల కేంద్రంలో అక్రమ కలప సామాగ్రీ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుంది. కలప అక్రమ రవాణా జరగకుండా అటవీశాఖ అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న వారిని కట్టడీ చేయాల్సిన అధికారులు తనిఖీలు చేపట్టడంలో విఫలమయ్యారు. దీంతో అనుమతులు లేని విలువైన టేకు కలప వస్తు సామాగ్రీ రూపంలో రాత్రింబవలే కాక పట్టపగలే తరలిపోతున్నాయి. కారణంగా అక్రమ కలపతో గృహోపకర సామాగ్రీ చేపడుతూ అటవీశాఖ ఆదాయానికి గండిపెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అటవీశాఖ అధికారులు స్పందించి అనుమతులు లేని అక్రమ కలప నిల్వల పై దాడులు చేపట్టి విలువైన టేకు సామాగ్రీ రవాణా కట్టడీ చేయాలని పలువురు కోరుచున్నారు.

కార్యకర్తల కోసం శ్రమిస్తున్న
ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్..!
కాంగ్రెస్ మండల యువ నాయకులు సింగం కార్తీక్

మాడుగులపల్లి మార్చి 31 సాక్ష్యం; పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎమ్మెల్సీ "కేతావత్ శంకర్ నాయక్" నిరంతరం శ్రమిస్తున్నారని నల్గొండ జిల్లా, మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ యువ నాయకులు సింగం కార్తీక్ ఒక ప్రకటనలో అన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్యకర్తలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారని తెలిపారు. వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారని కార్తీక్ చెప్పారు. "కార్యకర్తలే పార్టీకి వెన్నెముక" అని భావిస్తున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , వారి కష్టాలను గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తల శ్రేయస్సు కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఎమ్మెల్సీ తీసుకుంటున్న ఈ చర్యలపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కార్తీక్ పేర్కొన్నారు.

గొరిగే కృష్ణకు ఘన సత్కారం

ఉప్పల్, మార్చి 31 (సాక్ష్యం)... భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా గొరిగే కృష్ణ నియామకం సందర్భంగా ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. మంగళవారం ఉప్పల్‌లోని ఆయన నివాసంలో బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగరావు సాల్వాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మల్లెల నర్సింగ్ రావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి గొరిగే కృష్ణ కృషి మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ శ్రీవాణి, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, సీనియర్ నాయకులు వెంకట్రావు, జగదీష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపండి

– అదనపు డీసీపీ రవి

వరంగల్ 31 మార్చి (సాక్ష్యం) పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని అదనపు డీసీపీ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు కె సుధాకర్, యం. డి. యాకుబ్ అలీ,ఏ.ఆర్.ఎస్.ఐ లు సయ్యద్ సాధత్ అలీ,ఎస్.ఉపేంద్రం,హెడ్ కానిస్టేబుళ్లు డి. గత్తయ్య, కె. సోమనారాయణ,జి. ప్రేమ్ సుందర్,ఆర్. సమ్మయ్య వున్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్ ఆర్. ఐ స్పర్జన్ రాజ్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అరైవ్ అలైన్ రోడ్డు భద్రత కార్యక్రమం

సాక్ష్యం మార్చ్ 31 పాలేరు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లో మూడవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజురోజుకీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరణాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఈ అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించకపోవడం, ద్విచక్ర వాహనం నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడడం, మద్యం సేవించి వాహనం నడపడం, కార్లలో సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, సిగ్నల్ జంప్ స్టాప్ లైన్ దాటటం,హైవేలపై ఓవర్ టేకింగ్ వంటివి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు, ఆటో యూనియన్ వాళ్ళు ,స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

– రూరల్ ఎస్సై లక్ష్మయ్య

మిర్యాలగూడ డివిజన్ మార్చి 31 సాక్ష్యం న్యూస్ మిర్యాలగూడ మండల పరిధిలో ఎవరైనా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే వారంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య అన్నారు. తేదీ 31.03.2026 రోజు ఉదయం తడకమళ్ళ గ్రామ శివారులోని మూసి వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది తడకమళ్ళ గ్రామం శివారులోని స్మశాన వాటిక వద్దకు వెళ్లేసరికి ఒక ట్రాక్టర్ ట్రాలీ నిండా ఇసుక నింపుకొని మిర్యాలగూడ వైపు వస్తు ఉండగా అట్టి ట్రాక్టర్ ను ఆపి ట్రాక్టర్ డ్రైవర్ యొక్క వివరాలు మరియు ట్రాక్టర్ నెంబర్లను పరిశీలించగా ట్రాక్టర్ డ్రైవర్ యొక్క పేరు ఉత్తర్ల గోపి తండ్రి వెంకటేశ్వర్లు గ్రామం కామేపల్లిగూడెం వేములపల్లి మండలం అని అట్టి ట్రాక్టర్ యొక్క నెంబరు టీఎస్ 05 యు ఎఫ్ 5374 మరియు టీఎస్ 05 యు ఎఫ్ 5375 గా కలదు అట్టి ట్రాక్టర్ ను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని మిర్యాలగూడ రూరల్ పోలీసు వారు తెలిపారు.

ఎస్సీ శ్మశానవాటికకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, మార్చి 31 (సాక్ష్యం)... ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ఎస్సీ సమాజానికి చెందిన శ్మశానవాటికకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీని మంగళవారం స్వీకరించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎస్సీ సమాజానికి మౌలిక వసతుల కల్పనలో ఇది కీలక ముందడుగు అని పేర్కొన్నారు. శ్మశానవాటిక అభివృద్ధికి ఈ ప్రొసీడింగ్ ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మోహన్, డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మహేష్ యాదవ్, కృష్ణా రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, నూతలకంటి రాజు, తుంగా తిరుపతి, బండారి రఘు, లడ్డా సుధర్షన్, టీ. శ్రీరాములు, ఎర్పుల నర్సింగ్ రావు, ఎర్పుల నాగరాజ్, గౌడెల్లి శ్రీనివాస్, గౌడెల్లి సావిత్రి, గౌడెల్లి రాకేష్, ఎర్పుల సుజాత, ఎర్పుల శ్రీనివాస్, ఎర్పుల రవీందర్, ఎర్పుల చిన్న, అయ్యగారి రమేష్, అయ్యగారి శ్రీకాంత్, అయ్యగారి పవన్ కుమార్, అయ్యగారి హరీష్, టీహెచ్ బాలరాజ్, గ్యారా సతీష్, అబ్రహామ్, పూర్ణిమ, గడ్డ కాంతి, బొల్లం నరేష్, మింద్రాల ప్రభాకర్ తదితర డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.14 కోట్ల పనులు త్వరలో ప్రారంభం: మాజీ కార్పొరేటర్ శాంతి

ఉప్పల్, మార్చి 31 (సాక్ష్యం).. ఉప్పల్ పరిధిలో మంజూరైన సుమారు రూ.14 కోట్ల అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. వీఎస్‌టి కాలనీ అమ్మవారి గుడి ముందు వీధి, పరిసర వీధుల్లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సిమెంట్ రోడ్డు పనులను ఆమె మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం మంజూరైన ఈ రోడ్డు పనులు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నిలిచిపోయి, నిధులు వెనక్కి వెళ్లినట్లు తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులను తిరిగి తీసుకురావడంతో పాటు సుమారు రూ.10 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించి, ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు స్థానిక బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సువర్ణ, సుగుణాకర్ రావు, రోహిత్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, హనుమంతరావు, బూమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభలు నిర్వహించాలి

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

– ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష



వరంగల్: 31 మార్చి (సాక్ష్యం) రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభలను నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే విధంగా ఉండేలా చూడాలని సూచించారు. గ్రామసభలకు వార్డు సభ్యుల నుంచి ఎంపీలు, మంత్రుల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభల్లో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు గ్రామసభల్లో తమ అనుభవాలను పంచుకోవాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారంతో పాటు పాలు, రాగి జావా అందించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామాలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక అమలును కలెక్టర్లు నిరంతరం సమీక్షిస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చిందని, అదే ఉత్సాహంతో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణపై ప్రతి జిల్లాలో నివేదికలు సమర్పించాలని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను వివరించాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డి ఆర్ ఓ గణేష్,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్వర్క్‌లను అభివృద్ధి చేయాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిది(సాక్ష్యం)మార్చి 31: ప్రభుత్వ, ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్, టి – ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెట్వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని, మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ, డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ, టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ, ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ, భారత్ నెట్ ఇన్ఫ్రా వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిది(సాక్ష్యం)మార్చి 31: రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ౨హాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంటుక యాకయ్య అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ పదవీ విరమణ

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (మార్చి–31) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ూూ×)గా విధులు నిర్వహించిన గుంటుక యాకయ్యహ్ 7 సంవత్సరాల సేవ అనంతరం ఈరోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్,అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ యాకయ్యను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన దీర్ఘకాల సేవలను అభినందిస్తూ, పోలీస్ శాఖకు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. యాకయ్య 1989లో సివిల్‌గా పోలీస్ శాఖలో చేరి, వరంగల్ జిల్లా ఆత్మకూరులో తన సేవలను ప్రారంభించారు. అనంతరం 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు పొందుతూ, నిజాయితీతో విధులు నిర్వహించారు. 2025లో సేవా పతకం అందుకున్నారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్,యాకయ్యను రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,ఆర్.ఐలు నాగేశ్వర్ రావు,సోములు,ఎస్.ఐ రమేష్ బాబు,యాకయ్య ౯టుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్కంఠ పోరులో పంజాబ్ విజయం!

సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ చిత్తు

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. ముల్లాన్‌పూర్ వేదికగా మంగళవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో కూపర్ కానల్లీ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో పంజాబ్ గెలుపొందింది. మిగతా బ్యాటర్లు విఫలమైన వేళ.. కూపర్ కానల్లీ ఆఖరి వరకు క్రీజులో నిలిచి పంజాబ్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(27 బంతుల్లో 6 ఫోర్లతో 39), జోస్ బట్లర్(33 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గ్లేన్ ఫిలిప్స్(17 బంతుల్లో ఫోర్, సిక్సర్‌తో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో విజయ్‌కుమార్ వైశాక్(3/34) మూడు వికెట్లు తీయగా.. యుజ్వేంద్ర చాహల్(2/28) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్‌కు ఒక వికెట్ దక్కింది. అనంతరం పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 7 వికెట్లకు 165 పరుగులు చేసి గెలుపొందింది. కూపర్ కానల్లీ(44 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 72 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ప్రభ్ సిమ్రాన్ సింగ్(24 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 37) పర్వాలేదనిపించగా.. శ్రేయస్ అయ్యర్(18), నెహాల్ వధేరా(3), శశాంక్ సింగ్(4),

మార్కస్ స్టోయినీస్(0), మార్కో జాన్సెన్(9) తీవ్రంగా నిరాశపర్చారు. గ్లేవియర్ బార్ట్‌లెట్(5 బంతుల్లో సిక్సర్‌తో 11 నాటౌట్) విలువైన పరుగులు జోడించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/15) మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడా, అశోక్ శర్మ, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీసారు. గుజరాత్ టైటాన్స్ లోయార్డర్ వైఫల్యం ఆ జట్టు కొంపముంచింది. వాషింగ్టన్ సుందర్(16 బంతుల్లో 18), రాహుల్ తెవాటియా(10 బంతుల్లో 11 నాటౌట్) జిడ్డు బ్యాటింగ్ గుజరాత్ టైటాన్స్ భారీ స్కోర్ అవకాశాలను దెబ్బతీసింది. దాంతో ఈ మ్యాచ్‌లో గుజరాత్ ఓటమి చవిచూసింది. లోయరార్డర్ బ్యాటర్లు కాస్త దూకుడగా ఆడి 15-20 పరుగులు అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. 15 ఓవర్లలోనే 128 పరుగులు చేసిన గుజరాత్.. చివరి 5 ఓవర్లలో 34 పరుగులు చేసింది. స్లాగ్ ఓవర్లలో దూకుడుగా ఆడాల్సిన గుజరాత్ బ్యాటర్లు భారీ షాట్లు ఆడలేక చేతులెత్తేసారు.

సురేశ్ రైనా రికార్డు బద్దలు

ఐపీఎల్ 2026 సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం, 15 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అదరగొట్టే ప్రదర్శనతో ప్రారంభించాడు. సోమవారం గువాహటిలోని బర్సాపారా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. 128 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన అతనికి ఖాతా తెరవకముందే అదృష్టం కలిసొచ్చింది. సీఎస్‌కే ఫీల్డర్ కార్తీక్ శర్మ క్యాచ్ డ్రాప్ చేయడంతో బతికిపోయిన వైభవ్.. ఆ తర్వాత చెన్నై బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలతో హోరెత్తిస్తూ 17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేసి అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో అవుట్‌గా వెనుదిరిగాడు. ఈ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెన్నై జట్టును మ్యాచ్‌పై ఆశలు వదులుకునేలా చేశాడు. ఈ యువ కెరటం గత ఏడాది ఢిల్లీ పిచ్‌పై సీఎస్‌కే పైనే 33 బంతుల్లో 57 పరుగులు చేసి తన పరిణతిని చాటుకోగా, ఇప్పుడు విధ్వంసకర ఇన్నింగ్స్‌తో తన విశ్వరూపాన్ని పరిచయం చేశాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన మూడో బ్యాటర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో యూసఫ్ పఠాన్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్‌లతో కలిసి అతడు మూడో స్థానాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్‌లో యశస్వి జైస్వాల్ (13 బంతుల్లో), కేఎల్ రాహుల్, పాట్ కమిన్స్, రొమారియో షెపర్డ్ (14 బంతుల్లో) మాత్రమే వైభవ్ కంటే ముందున్నారు. ఇక రాజస్థాన్ రాయల్స్ తరఫున ఇది రెండో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ కావడం విశేషం. గత ఏడాది జైపూర్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 17 బంతుల్లోనే ఫిఫ్టీ (ఆ మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ సాధించాడు) చేసిన తన పాత రికార్డును అతడు ఇప్పుడు తిరగరాశాడు. సురేశ్ రైనా, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ లాంటి స్టార్లు 16 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా, ఈ కుర్రాడు వారిని కూడా వెనక్కి నెట్టేయడం గమనార్హం. తొలి పూర్తి స్థాయి టోర్నీలోనే ఇలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడటం రాజస్థాన్ ఫ్రాంచైజీకి ఎంతో సంతోషాన్నిస్తోంది.

వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవద్దు.. అశ్విన్ సంచలన వ్యాఖ్యలు.!

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసిన వైభవ్ ఆటతీరుకు అందరూ ఫిదా అయ్యారు. ఈ ప్రదర్శన తర్వాత అతడిని జాతీయ జట్టులోకి 'ఫాస్ట్ ట్రాక్' చేయాలని కొందరు నిపుణులు కోరుతున్నారు. అయితే, తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. వైభవ్‌పై ఇప్పుడే అంచనాల భారం వేయవద్దని సూచించాడు."అతనికి ఇప్పుడే లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా పిల్లాడే. ఒకవేళ ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, వైభవ్ 40 ఏళ్ల వరకు ఆడినా అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ కెరీర్ మిగిలి ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి, సమయం వచ్చినప్పుడు అతనే తన సత్తాతో భారత జట్టులోకి వస్తాడు. అతను టీమ్ ఇండియాకు ఆడటంలో సందేహం లేదు, కానీ అంత తొందర ఎందుకు?" అని అశ్విన్ ప్రశ్నించాడు. తన మాజీ జట్టుపై వైభవ్ చేసిన దాడిని అశ్విన్ కొనియాడాడు. వైభవ్ బ్యాట్ స్పీడ్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని, అతని వద్ద ఉన్న ఆత్మవిశ్వాసం అసాధారణమని పేర్కొన్నాడు. 15 ఏళ్లు నిండిన కొద్ది రోజుల్లోనే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది తన వయస్సును స్కోరు బోర్డుపై చూపించాడని చమత్కరించాడు. "వైభవ్ దాటికి సీఎస్‌కే బౌలర్ల వద్ద సమాధానం లేదు. మైదానంలో వారు పూర్తిగా డీలా పడిపోయారు. రాజస్థాన్ రాయల్స్ ఈ ప్రదర్శన ద్వారా తాము కూడా ఈ టోర్నీలో అత్యంత శక్తివంతమైన జట్టు అని చాటిచెప్పారు" అని అశ్విన్ విశ్లేషించాడు. ఫ్రాంచైజీ క్రికెట్ నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం అనేది పెద్ద సవాల్ అని అశ్విన్ గుర్తు చేశాడు. ఒత్తిడిని తట్టుకోవడం, నిలకడగా రాణించడం, వివిధ పరిస్థితులకు అనుగుణంగా మారడం నేర్చుకోవడానికి సమయం పడుతుందన్నాడు. వైభవ్ లాంటి అరుదైన ప్రతిభను అతిగా ఒత్తిడికి గురిచేయకుండా, సహజంగా ఎదిగేలా చూడటమే భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు. తొలి మ్యాచ్‌లో ఘనవిజయం సాధించిన రాజస్థాన్ రాయల్స్, ఇప్పుడు తమ రెండో మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ తన జోరును కొనసాగిస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

బిగ్‌బాస్ బ్యూటీతో మహమ్మద్ సిరాజ్ డేటింగ్..?

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. బిగ్ బాస్ ఫేమ్ మహిరా శర్మతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరూ ఒకే కాఫీ షాప్‌లో కలిసి కనిపించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ కాఫీ షాప్ నుంచి ఈ ఇద్దరూ విడివిడిగా బయటకు వచ్చినప్పటికీ, ఒకే సమయంలో అక్కడే ఉండటంతో సందేహాలు మొదలయ్యాయి. వీరిద్దరూ కలిసి క్వాలిటీ టైమ్ గడిపారని, ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే ఈ డేటింగ్ వార్తలపై మహమ్మద్ సిరాజ్, మహిరా శర్మ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగని ఖండించను లేదు. సిరాజ్, మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. 2024 చివర్లోనే ఈ ప్రచారం మొదలైంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు ఫాలో అవ్వడం, ఫొటోలకు లైక్ చేసుకోవడంతో ఈ

పుకార్లు మొదలయ్యాయి. గతేడాది ఈ డేటింగ్ వార్తలను సిరాజ్ ఖండించాడు. అవన్నీ అవాస్తవం, నిరాధారమైనవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టాడు. ఆ వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించాడు. మహిరా కూడా ఈ పుకార్లను ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని, తన కెరీర్‌పై మాత్రమే ఫోకస్ పెట్టానని స్పష్టం చేసింది. కానీ ప్రతీ సెలెబ్రిటీ కపుల్ ఇలానే చెబుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతుండటంతో ఈ డేటింగ్ పుకార్లు మరోసారి తెరపైకి వచ్చాయి. పంజాబ్ కింగ్స్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో గుజరాత్ టైటాన్స్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న సిరాజ్.. ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్‌లో 1997లో పుట్టిన మహిరా శర్మ.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది.

రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 2026 మార్చి 31న భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రి

కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక బీజేపీకి అదనపు బలాన్నిచ్చింది. యువతను ఆకర్షించే వ్యూహాత్మక అడుగుగా పార్టీ భావిస్తోంది. లియాండర్ పేస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతారని బీజేపీ నమ్ముతోంది. లియాండర్ పేస్ 1973 జూన్ 17న కోల్‌కతాలో క్రీడా నేపథ్యమున్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీ కాంస్యం సాధించగా, తల్లి జెన్నిఫర్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది ఆయన తండ్రి కన్నుమూశారు. పేస్ 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం సాధించిన కేడీ జాదవ్ తర్వాత తొలి భారతీయుడు ఆయనే.

ఐపీఎల్ తరహాలోనే ఎంపీఎల్ టీ20 2026 వేలం

మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ కోసం నిర్వహించిన ప్లేయర్స్ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది. మొత్తం 10 ఫ్రాంచైజీలు పాల్గొన్న ఈ వేలంలో 243 మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రముఖ వేలం నిర్వాహకుడు చారు శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియ పూర్తిగా ఐపీఎల్ తరహాలోనే సాగడం విశేషం. ఈసారి లీగ్‌లోకి కొత్తగా రాయల్ నిమార్ ఈగల్స్, మాళ్వా స్టాలియన్స్, ఉజ్జయిన్ ఫాల్కన్స్ జట్లు ప్రవేశించడంతో పోటీ మరింత తీవ్రమైంది. వెంకటేష్, రజత్ పాటిదార్, అనికేత్ వర్మ, ఆశుతోష్ శర్మ వంటి ఎంపీఎల్ 'గ్రేడ్ ఏ' ఆటగాళ్లను తమ జట్లలో చేర్చుకోవడానికి పలు జట్లు పోటీపడ్డాయి. ఐపీఎల్ జట్టు 'ఢిల్లీ డేర్‌డెవిల్స్' స్టార్ ఆటగాడైన ఆశుతోష్ శర్మ ఎంపీఎల్ వేలంలో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఈ ప్లేయర్ కోసం అన్ని జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. 'మల్వా స్టాలియన్స్' జట్టు రూ. 15 లక్షల బిడ్‌ను దాఖలు చేసి, ఆశుతోష్ శర్మను ఈ సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా మార్చింది.

ఆ తర్వాతి స్థానాల్లో అక్షత్ రఘువంశీ రూ. 13.80 లక్షలకు, అనికేత్ వర్మ రూ. 13.20 లక్షలకు, శివాంగ్ కుమార్ రూ. 13 లక్షలకు, మంగేష్ యాదవ్ రూ. 12 లక్షలకు, మాధవ్ తివారీ రూ. 10.60 లక్షలకు, సారాంశ్ జైన్ రూ. 9.60 లక్షలకు ('రాయల్ నిమార్ ఈగల్స్' జట్టు ద్వారా) అమ్ముడయ్యారు. కేవలం సీనియర్లే కాకుండా, అండర్-19, దేశవాళీ టోర్నీల్లో రాణించిన యువ ఆటగాళ్లకు ఈ వేలం ఒక బంగారు అవకాశంలా మారింది. కేటగిరీ-సీ, డీలో ఉన్న వర్ధమాన క్రికెటర్లను సైతం జట్లు మంచి ధరలకు కొనుగోలు చేశాయి. ముంబై ఇండియన్స్, ఆర్సీబీ వంటి ఐపీఎల్ జట్లలో ఆడిన అనుభవం ఉన్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ సంవత్సరం మధ్యప్రదేశ్ క్రికెట్ లీగ్ లో మూడు కొత్త జట్లు చేరాయి. ఇవి మల్వా, నిమార్, ఉజ్జయిని ప్రాంతాలకు

ప్రాతినిధ్యం వహిస్తాయి. అదనంగా, రెండు కొత్త మహిళల జట్లు కూడా చేరాయి. ఎంపీసీఏ అధ్యక్షుడు మహానార్యమన్ సింధియా వేలం ప్రక్రియను ప్రారంభించారు. ఫ్రాంచైజీ యజమానులను, హాజరైన వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ, మధ్యప్రదేశ్‌లో క్రికెట్ ప్రతిభను గుర్తించడానికి, వారికి ఒక వేదికను కల్పించడానికి ఎంపీఎల్ ఒక అద్భుతమైన మాధ్యమంగా పరిణమించిందని ఆయన పేర్కొన్నారు. ఎంపీఎల్ ద్వారా అనేక మంది ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచి, ఫ్రా, ఫ్రాతోపాటు భారత జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది తొలిసారిగా వేలం జరుగుతోంది. భారత క్రికెట్ తోపాటు వివిధ ఇతర క్రీడలతో అనుబంధం ఉన్న ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ చారు శర్మ ఈరోజు వేలం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ కార్యక్రమాన్ని అత్యంత వృత్తిపరమైన రీతిలో నిర్వహించారు.

'పిఠాపురంలో' 'పట్టుకో బాబా' పాట ఆవిష్కరించిన ప్రముఖ దర్శకుడు కొరటాల శివ

సీనియర్ దర్శకులు మహేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన 'పిఠాపురంలో ... అలా మొదలైంది' చిత్రం ఏప్రిల్ లో విడుదలకు సిద్ధమవుతోంది. డాక్టర్ రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇందులో ప్రధాన తారాగణం. మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్ పై దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీరామ్ తపస్వి రాసిన 'పట్టుకో బాబా' పాటను ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఆవిష్కరించి, టీం కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా కొరటాల శివ మాట్లాడుతూ... "చంద్ర

మహేష్ గారు అప్పట్లో తీసిన బ్లాక్ బస్టర్ 'ప్రేయసి రావే' కి నేను రైటింగ్ అసిస్టెంట్ గా పని చేశాను. ఆ తర్వాత ఆయన తీసిన మరికొన్ని చిత్రాలకు కూడా నేను పని చేశాను. అందుకే ఈ పాటను ఆవిష్కరిస్తున్నందుకు చాలా ఆనంద పడుతున్నాను. ఇవాల్టి యువతరం ప్రేమ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, తల్లితండ్రులతో వాళ్ళకున్న కమ్యూనికేషన్ గ్యాప్ ని చర్చిస్తూ రిలేషన్ షిప్స్, అండర్స్టాండింగ్స్ నేపథ్యంలో ఈ సినిమా తీయడం చాలా మంచి విషయం. ఎందుకంటే ఇలాంటి సినిమాలు ఇప్పుడు అవసరం. దర్శకుడు చంద్ర మహేష్ గారి సెన్సిబిలిటీస్ గురించి నాకు తెలుసు. ఒక ఫీల్ ని ఎంత ఇంపాక్ట్ గా చెబుతారో 'ప్రేయసి రావే' టైంలోనే చూశాను. ఆ సినిమా క్లైమాక్స్ ఇప్పటికీ అందరికీ గుర్తుంటుంది. ఆ రోజులు నాకిప్పటికీ గుర్తున్నాయి. "ప్రేయసి రావే' లాగా అదే ఫీల్ తో 'పిఠాపురంలో' సినిమా ఉంటుందని నమ్ముతున్నాను. చంద్ర మహేష్ గారికి పెద్ద విజయం దక్కాలని నా ఆకాంక్ష" అని చెప్పారు. దర్శకుడు మహేష్ చంద్ర మాట్లాడుతూ "ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అన్ని ఏరియాల పంపిణీదారులు చాలా ఆసక్తి కనబరుస్తున్నారు. సినిమా ఫస్ట్ కాపీ తో సహా సిద్ధమయింది. ఏప్రిల్ లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం" అని తెలిపారు. ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేసిన వీవీ వినాయక్ , ట్రైలర్ రిలీజ్ చేసిన ' ప్రేయసి రావే ' టీమ్ శ్రీకాంత్ , శివాజీరాజా, పృథ్వీ, ఎంఎం శ్రీలేఖ, సెకండ్ సాంగ్ రిలీజ్ చేసిన కొరటాల శివ లకు మహేష్ చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

పల్లిచట్టంబి" మా డ్రీమ్ ప్రాజెక్ట్, ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఇది మనందరి సినిమా కాబోతోంది

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పల్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. "పల్లి చట్టంబి" సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ

అంచనాలు నెలకొంటున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఏప్రిల్ 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ – "పల్లిచట్టంబి" చిత్రానికి తెలుగు వెర్షన్ సాంగ్స్ రాశాను. టొవినో థామస్ కు నేను రూసిన మూడో చిత్రమిది. గతంలో మాయానది, వ్యూహం అనే ఆయన సినిమాలకు పాటలు రాశాను. టొవినో థామస్ అంటే ఆలిండియా ఫేమస్. కయదు ఫస్ట్ సినిమా అల్లూరి. ఆ చిత్రానికి నేను అన్ని సాంగ్స్ రాశాను. జేక్స్ బిజోయ్ చాలా మంచి మ్యూజిక్ డైరెక్టర్. ఆయన కంపోజ్ చేసిన తుదరుమ్, కొత్తలోక తర్వాత ఈ సినిమాకు సాహిత్యాన్ని అందిస్తున్నాను. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు యాక్టర్ శత్రు మాట్లాడుతూ – నేను మలయళంలో నటించిన తొలి చిత్రమిది.

బైకర్ లో చేసిన బుల్లెట్ సునీల్ క్యారెక్టర్ నా కెరీర్ లో చాలా కొత్తగా ఉంటుంది

సినిమా హాలీవుడ్ రేంజ్ లో వచ్చింది. ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుంది: హీరో రాజశేఖర్

చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన హై-ఆక్టేన్ రేసింగ్ డ్రామా 'బైకర్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ అడ్వంచరస్ చిత్రంగా రూపొందుతున్న బైకర్ డాల్బీ సినిమా, EPIQ, 4DX, PCX వంటి ప్రీమియం ఫార్మాట్లలో విడుదల కానుంది. ఈ చిత్రంలో సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే గ్లింప్స్‌లు, పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఏప్రిల్ 3న ఈ సినిమా థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో రాజశేఖర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

బైకర్ సినిమా మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తోంది కదా.. మీరు హీరోగా నటించిన సినిమా వస్తున్నప్పుడు ఉన్నంత టెన్షన్ ఉందా లేదా రిలాక్స్డ్ గా ఉన్నారా ?

–చాలా రోజుల తర్వాత నేను చేసిన సినిమా రిలీజ్ అవుతోంది. నేను బాగా ఇష్టపడి చేసిన సినిమా బైకర్. ఎప్పుడు ఏప్రిల్ 3 వస్తుందా అని ఎదురు చూస్తున్నాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న కొద్దీ చాలా ఆనందంగా ఉంది. నేను నటించిన సినిమా ఇది. నా సినిమాలానే ఎప్పుడు రిలీజ్ అవుతుంది? ఆడియన్స్ ఎంతలా మెచ్చుకుంటారు? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

ఈ సినిమా మీరు యాక్సెప్ట్ చేయడానికి ప్రధాన కారణం ఏమిటి ?

–ముందుగా నేను ఏ క్యారెక్టర్ చేసిన అది బాగుండాలి, నాకు నచ్చాలి. అప్పుడే నేను చేయగలుగుతాను. అలాగే క్యారెక్టర్ బాగుంటే సరిపోదు. సినిమా కూడా అద్భుతంగా ఆడాలి. కథ బాగుండాలి. నేను బైకర్ కథ విన్నప్పుడు నా క్యారెక్టర్, కథ రెండు నచ్చే ఈ సినిమా చేశాను. బైకర్ కథ పరంగా సూపర్ గా హిట్ అవుతుంది. అలాగే నా క్యారెక్టర్ కూడా అద్భుతంగా వచ్చింది. సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.

మీకు బైక్స్ అంటే పర్సనల్ గా ఇష్టమా?

–నాకు చిన్నప్పటినుంచి బైక్స్ అంటే చాలా ఇష్టం. మా అమ్మమ్మగారింట్లో ఒక బుల్లెట్ బండి ఉండేది. నేను సెలవుల్లో అక్కడికి వెళ్ళిన ప్రతిసారి ఆ ఊరు మొత్తం బుల్లెట్లో తిరిగేవాడిని. ఆ తర్వాత బైక్స్ మీద ఆసక్తి పెరుగుతూ వచ్చింది. శేషు సినిమా సమయంలో స్వయంగా నేనే యమహా సిక్స్ ఫిఫ్టీ సిసి బండి కొనుక్కొని ఆ షూటింగ్ కి వాడడం జరిగింది. ఆ తర్వాత అదే బైక్ ని రోజు నడుపుకునేవాడిని. నేను నడిపే విధానం చూసి 'మీరు చాలా రిస్క్ తో నడుపుతున్నారని నాకు తెలియకుండానే జీవిత ఆ బైక్ అమ్మేశారు (నవ్వుతూ) బైకర్ లో నా క్యారెక్టర్ పేరు బుల్లెట్ సునీల్. ఈ క్యారెక్టర్ గురించి పూర్తి వివరాలు మీరు సినిమాలోనే చూడాలి.

డైరెక్టర్ అభిలాష్ రెడ్డి గురించి ?

–అభిలాష్ గారు చాలా మంచి డైరెక్టర్. ఒక యాక్టర్ నుంచి ఎలాంటి పర్ఫార్మెన్స్ కావాలో ఆయనకి చాలా క్లారిటీ ఉంటుంది. ఆయన కథ మీద క్యారెక్టర్ మీద చాలా గ్రిప్ ఉన్నా దర్శకుడు . ఆయన అనుకునది వచ్చేంతవరకు ఎక్కడ కూడా రాజీపడరు. చాలా ఇన్వాల్వ్మెంట్ ఉన్న డైరెక్టర్.

–ఈ క్యారెక్టర్ కి సంబంధించి ఆయన ప్రతి విషయంలో చాలా క్లారిటీగా ఉన్నారు. ఈ సినిమాలో నన్ను చాలా కొత్తగా చూపించారు. డైరెక్టర్ విజన్. కథ వల్లే అది సాధ్యపడింది. సినిమా చూసిన ప్రేక్షకులు కచ్చితంగా నా క్యారెక్టర్ ని అభినందిస్తారు.

–ఇందులో బైక్ రేసింగ్ సీన్స్ అద్భుతంగా

ఉంటాయి. ఒక హాలీవుడ్ రేంజ్ సినిమాలా ఉంటుంది. అలాగే ఫాదర్ సన్ ఎమోషన్ కూడా అద్భుతంగా ఉంటుంది. చాలా సెంటిమెంట్ సీన్స్ ఉన్నాయి.

శర్వానంద్ గారితో పనిచేయడం ఎలా అనిపించింది? ఒక సీనియర్ హీరోగా మీరు ఎలాంటి ఇన్పుట్స్ ఇచ్చేవారు?

–నేను నా డైలాగ్ నా క్యారెక్టర్ గురించే ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటాను. అందరం మంచి కొలీగ్స్, ఫ్రెండ్స్ లాగా వర్క్ చేసాము.

సినిమా మీరు చూశారా ?

–ఇంకా లేదండి. రిలీజ్ రోజు అందరితో కలిసి థియేటర్ లో చూడాలని వెయిట్ చేస్తున్నాను.

యువి క్రియేషన్స్ గురించి ?

–యూవీ క్రియేషన్స్ అంటే రాయల్ ట్రీట్మెంటు. ఎక్కడ ఖర్చుకి వెనకాడరు. ఈ సినిమాని హాలీవుడ్ క్వాలిటీతో తీసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సబ్జెక్టు కోసం క్వాలిటీ కోసం ఎక్కడ రాజీ పడకుండా ఖర్చు చేశారు. ఈ విషయంలో వారిని అభినందించాలి. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధించి వాళ్ళు పెట్టిన ఖర్చు తిరిగి రావాలని కోరుకుంటున్నాను. ఖచ్చితంగా ఈ సినిమా సూపర్ హిట్ అవుతుంది.

మీ సినిమాల విషయంలో మీ ఫ్యామిలీ సపోర్ట్ ఎలా ఉంటుంది ?

–నాకు ఫ్యామిలీ ఎప్పుడు కూడా బిగ్గెస్ట్ స్ట్రెంత్. ఈ సినిమా, నా క్యారెక్టర్ ఇంత అద్భుతంగా రావడానికి ఒక కారణం జీవిత, మా పిల్లలు. వాళ్ల సపోర్టు చాలా గొప్పది. ఈ సినిమా నేను చేసినప్పుడు నన్ను స్కూల్ కి డ్రాప్ చేసి మళ్లీ అక్కడి నుంచి తీసుకొచ్చే ఒక మదర్ లాగా చూసుకున్నారు.

–మా పాషన్, ప్రొఫెషన్ రెండు సినిమానే. ఇంట్లో మొత్తం సినిమా వాతావరణమే ఉంటుంది. కొత్త సినిమాలు రిలీజ్ అయితే నేరుగా థియేటర్స్ కి వెళ్లి చూస్తుంటాం. అలాగే ఏదైనా కథ క్యారెక్టర్ వస్తే అందరం కలిసి డిస్కస్ చేస్తాం. అలాగే షూటింగ్లో జరిగిన విశేషాలు కూడా మాట్లాడుకుంటుంటాం. మేమందరం కూడా సినిమా ప్రొఫెషన్ లోనే ఉన్నాం కాబట్టి చాలా కంఫర్ట్ ఉంటుంది.

కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి ?

–పవన్ సాదినేని గారితో 'మగాడు' అనే సినిమా చేస్తున్నాను. అది ఇంకా 20% మిగిలింది. నెక్స్ట్ మంత్ నుంచి షూటింగ్ అనుకుంటున్నారు. అలాగే నేను రమ్య విశ్వదేవ్ శివాని కలిసి ఒక సినిమా చేస్తున్నాం. అది షూటింగ్ జరుగుతుంది త్వరలోనే టైటిల్ రిలీజ్ చేస్తాం. బైకర్ తో పాటు ఈ రెండు సినిమాలు కూడా కచ్చితంగా నా కెరీర్లో చాలా మంచి సినిమాలు అవుతాయని నమ్మకం ఉంది.

ఏప్రిల్ 3న రాబోతోన్న 'రాకాస' ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది

ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిహారిక కొణిదెల

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల నిర్మించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్, పాటలు ఇలా అన్నీ కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఈ మూవీని ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలోనే సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో.. నిహారిక కొణిదెల మాట్లాడుతూ .. 'జీ స్టూడియోతో, దివ్య గారితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. యూట్యూబ్‌లో 'మ్యాడ్ హౌస్' అని ఓ సిరీస్ చేశాం. ఆ టైంలో మానస గారి డైలాగ్స్ మొదటగా విన్నాను. ఆ తరువాత మానస గారిని చూశాను. ఆమె తక్కువ మాట్లాడుతుంది. కానీ చాలా ఆలోచిస్తుంటుంది. 24 గంటలు సినిమా గురించి, కథ గురించే ఆలోచిస్తుంటుంది. మానస ఇంకా ఇంకా చాలా ఎత్తుకు వెళ్తుంది. మానస గారు, మహేష్ గారు, యదు వంశీ గారి వంటి వారిని ఇంట్రడ్యూస్ చేయడం నాకు గర్వంగా అనిపిస్తుంది. 'కమిటీ కుర్రోళ్లు' చేస్తున్నప్పుడు 11, 15 మంది కొత్త వాళ్లతో చేయడం ఎందుకు అన్నారు?.. 'రాకాస' టైంలో ఇలాంటివి ఎందుకు 'కమిటీ కుర్రోళ్లు' లాంటి సినిమాలు చేసుకోవచ్చు కదా అని అన్నారు.. 'బరి' చేస్తుంటే.. ఫ్యామిలీ మెంబర్స్‌తో ఎందుకు? అని అంటున్నారు.. ఇలా అనే వాళ్లు అంటూనే ఉంటారు.. నాకు నచ్చింది నేను చేస్తూనే ఉంటాను. నేను నా ప్రతీ సినిమాతో కొత్త విషయాల్ని నేర్చుకుంటూనే ఉంటాను. నాకు కొణిదెల ఫ్యామిలీ, పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ రెండూ సమానమే. నా మీద నమ్మకం పెట్టుకుని, నాకు ఫ్రీడం ఇచ్చిన నా తల్లిదండ్రులకు థాంక్స్. రమేష్ గారు మొదటి నుంచి మాకెంతో సపోర్ట్ చేస్తూ ఉన్నారు. అనుదీప్ గారికి అద్భుతమైన మ్యూజిక్ టాలెంట్ ఉంది. రాజు గారి విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. విజయ్ మాస్టర్ గారిని సెట్లో చూస్తే మా నాన్న గారిని చూసినట్టే అనిపిస్తుంది. అన్వర్ అలీ గారు కేవలం ఎడిటర్‌గా కాకుండా అన్ని బాధ్యతల్ని చూసుకుంటారు. నాన్న గారి వల్ల నాకెంతో మంది పరిచయమయ్యారు. అందులో గెటప్ శ్రీను ఒకరు. ఆయన నన్నెంతో జాగ్రత్తగా చూసుకుంటారు. నయన్‌లో ఓ ప్రత్యేకత ఉంది. ఆమె చాలా మంచి వ్యక్తి. సంగీత్ పైనింగ్ స్టార్. 'రాకాస' చిత్ర విజయంలో సంగీత్‌కి సింహభాగం దక్కుతుంది. మేం నిజాయితీతో వంద శాతం కష్టపడి ఓ మంచి సినిమాని చేశాం. మా పింక్ ఎలిఫెంట్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికి సొంతిల్లు, కారు ఉండాలి. ఫ్యామిలీతో ట్రిప్స్‌కి వెళ్తుండాలి. అదే నా లక్ష్యం. ఏప్రిల్ 3న రాబోతోన్న 'రాకాస' ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది' అని అన్నారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ .. 'గత ఏప్రిల్‌లో నేను, మానస గారు, నిహారిక గారు కలిసి ఓ ఫోటో దిగి ఇన్ స్టాలో షేర్ చేశాను. ఏప్రిల్ 3న మా సినిమా రాబోతోంది. ఓ మంచి సినిమాతో ఆడియెన్స్ ముందుకు రావాలనే గత ఏడాది ఫిక్స్ అయ్యాం. సినిమా రిలీజ్ తరువాత రాజు గారి విజువల్స్, అనుదీప్ గారి మ్యూజిక్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. మహేష్ గారి వల్లే నాకు 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వచ్చింది. దర్శకుడిగా మహేష్ 'ఇట్లు అర్జున'తో బ్లాక్ బస్టర్ కొట్టబోతోన్నారు. చలికాలంలో రాత్రిపూట ఎక్కువగా షూటింగ్ చేశాం. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఆర్టిస్ట్‌కి థాంక్స్. నయన్‌కి మంచి టాలెంట్ ఉంది. ఆమెతో పని చేయడం ఆనందంగా ఉంది. గెటప్ శ్రీను గారు చాలా మంచి వ్యక్తి. నిహారిక గారు చాలా సున్నితమైన వ్యక్తి. ఆమెకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' నుంచి మానస గారితో నాకు మంచి బంధం ఉంది. జనాలు సినిమాని చూసి వదిలేయకూడదు, ఇంటికి తీసుకెళ్లాలి, గుర్తు పెట్టుకోవాలి, వాళ్లు పెట్టే డబ్బులకి సరిపడేలా న్యాయం చేయాలని మానస గారు తపన పడుతుంటారు. ఆడియెన్స్‌ని ఆమె ఎంతగానో రెస్పెక్ట్ చేస్తుంటారు. మేం ఓ మంచి సినిమాని తీశామని నమ్ముతున్నాం. ఆడియెన్స్ పెట్టే ప్రతీ పైసాకి వర్త్ అనిపించేలా మా చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 3న 'రాకాస' రాబోతోంది. అందరూ చూడండి. తప్పకుండా నిరాశ పర్చదు. మంచి సినిమా తీయడానికి మేం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాం. మా యూవీ క్రియేషన్స్, శర్వా అన్న 'బైకర్' కూడా ఏప్రిల్ 3న రాబోతోంది. రెండు సినిమాల్ని ఆడియెన్స్ చూసి హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నయన్ సారిక మాట్లాడుతూ .. 'నిహారిక గారి పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో ఇది నాకు మూడో ప్రాజెక్ట్. 'హలో వరల్డ్'తో నా సినీ ప్రయాణం మొదలైంది. నిహారిక గారితో పని చేస్తే లక్ కలిసి వస్తుంది. 'రాకాస'తో మళ్లీ ఆమెతో పని చేయడం ఆనందంగా ఉంది. మా అందరినీ బాగా చూసుకున్న రమేష్ గారికి థాంక్స్. మానస శర్మ గారికి సినిమా పట్ల చాలా ఫోకస్, క్లారిటీ ఉంది. సెట్‌లో గెటప్ శ్రీను గారు అందరినీ ఎంటర్టైన్ చేస్తుంటారు. సంగీత్‌తో ఉన్న ర్యాప్‌తో ఇంకా ఏ కో యాక్టర్‌తో నాకు లేదు. 'రాకాస'ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు. ఏప్రిల్ 3న మా సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. దర్శకురాలు మానస శర్మ మాట్లాడుతూ .. 'నిహారిక గారు మా లక్కీ ఛార్మ్. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో సిరీస్‌ను డైరెక్ట్ చేస్తే.. ఆ వెంటనే సినిమా డైరెక్షన్ ఛాన్స్ కూడా వస్తుంది. నా 'బెంచ్ లైఫ్' తరువాత నాకు 'రాకాస' అవకాశం వచ్చింది. నిహారిక గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. రాజు గారికి పని పట్ల ఎంతో ఉత్సాహం ఉంటుంది. అనుదీప్ గారితో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నా రైటింగ్‌లో భాగస్వామి అయిన మహేష్ గారికి థాంక్స్. అన్వర్ గారు నాకెంతో సపోర్ట్ చేశారు. నయన్‌తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన గెటప్ శ్రీను గారు, బ్రహ్మాజీ గారు, తనికెళ్ల భరణి గారికి థాంక్స్. సంగీత్ శోభన్ నా బలం. ఏప్రిల్ 3న మా చిత్రం రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి'



అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో గోకులం గోపాలన్ నిర్మాతగా రొజిన్ థామస్ తెరకెక్కించిన 'కథనార్' ట్రైలర్ విడుదల

గోకులం మూవీస్ బ్యానర్ మీద గోకులం గోపాలన్ నిర్మాతగా రొజిన్ థామస్ తెరకెక్కించిన చిత్రం 'కథనార్'. ఈ సినిమాలో జయసూర్య, అనుష్క శెట్టి, ప్రభుదేవా, సనూప్ సాన్ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. 'విజ్ఞానం యొక్క రూపం మూలం ఎలా ఉన్నా కూడా.. కాంతూర్ శాలయలో దాన్ని ఆహ్వానిస్తారు.. ఇంద్రజాలాన్ని నేను నమ్మను.. అవగాహనతో రహస్య మార్గాలలో వాళ్లు దాన్ని పరిశోధిస్తున్నారు.. ఎవరి ఊహకి అందని.. అందరూ ఆశ్చర్యంతో చూసే ఒక మాయా జాలం.. మన ఆత్మతో కలిసి మన జ్ఞాపకాలతో ఐక్యం కాబోయే ఒక సంఘటన.. చేర మహారాజుకి కుంచమున్ తరువున శుభాకాంక్షలు'.. 'చూసినది విన్నది ఏదీ రాదు.. వచ్చేది ఒక్కటే.. ఆపత్కాలంలో వచ్చే మహా మనిషి అగ్ని ఒక్కటే'.. 'కరం కలిస్తే ఆప్యాయిత.. కరం వెడిస్తే నాశనమే బలం'.. 'ఒక శరీరాన్ని అదుపు చేసే ఎక్కువ శక్తిని మీరు నియంత్రించగలిగారు.. ఎలాగా?'.. 'మేం చెప్పేది నమ్మండి. వేనాడు ఆపదలో ఉంది'.. 'మాయ.. ప్రపంచమే మాయ' అంటూ సాగిన డైలాగ్స్‌తో ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఇక ఈ ట్రైలర్‌లో జయసూర్య, అనుష్క శెట్టి, ప్రభుదేవా, సనూప్ సాన్, శాండీ, దేవిక, నితీష్ భరద్వాజ్, వినీత్, హరీష్ ఉత్తమన్, శ్రీకాంత్ మురళి, కులప్రీత్ యాదవ్‌లను చూపించిన తీరు, ఒక్కో పాత్ర, వారి లుక్‌ను రివీల్ చేసిన తీరు అద్భుతంగా ఉంది. ఇక ఇందులోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందనిపిస్తోంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ఇండియన్ సినీ లవర్స్‌కి నెవ్వర్ బిఫోర్ అనిపించేలా సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి ఆర్ రామానంద్, రోజిన్ థామస్ రైటర్స్‌గా పని చేశారు. ఈ సినిమాకి నీల్ డి కున్హా కెమెరామెన్‌గా, రాహుల్ సుబ్రహ్మణ్యన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్‌లను ప్రకటించనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756